**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 72 సోమవారం, జూన్ 10, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8




దేశ ప్రధానిగా నరేంద్రమోదీ వరుసగా మూడోసారి ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మోదీతో సరిగ్గా 7 గంటల 23 నిమిషాలకు ప్రమాణస్వీకారం చేయించారు. నరేంద్ర దామోదర్‌దాస్ మోదీ అంటూ మోదీ ప్రమాణాన్ని ప్రారంభించారు. నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రధాని పదవి చేపట్టిన రెండో వ్యక్తిగా మోదీ కొత్త రికార్డు క్రియేట్ చేశారు.

# మోదీ 3.0

## క్యాబినెట్‌లో కొత్తగా 10 మందికి చోటు..!

కేంద్రంలో నరేంద్రమోదీ సర్కార్ ముచ్చటగా మూడోసారి కొలువు దీరింది. ప్రధాని నరేంద్రమోదీతోపాటు మరో 71 మంది కేంద్ర మంత్రులు ప్రమాణం చేశారు. వారిలో కొత్తగా ఏడుగురు నేతలకు మోదీ తన మంత్రి వర్గంలో చోటు కల్పించారు. వారిలో ఉత్తరప్రదేశ్ లోని పిలిభిత్ లోక్ సభ స్థానం నుంచి ఎన్నికైన జితిన్ ప్రసాద, గుజరాత్ లోని నస్వారి స్థానం నుంచి నాలుగోసారి గెలుపొందిన సీఆర్ పాటిల్ చోటు దక్కించుకున్నారు. సీఆర్ పాటిల్ ప్రస్తుతం బీజేపీ గుజరాత్ శాఖ అధ్యక్షుడిగా ఉన్నారు. కేరళలోని త్రిసూర్ నుంచి తొలిసారి ఎంపీగా గెలుపొందిన సురేశ్ గోపిని మోదీ తన మంత్రివర్గంలోకి తీసుకున్నారు. ఆయన సినీ రంగం నుంచి రాజకీయాల్లోకి ప్రవేశించారు. కేరళ నుంచి బీజేపీ ఎంపీగా ఎన్నికైన తొలి నేత సురేశ్ గోపి.తెలంగాణలోని కరీంనగర్ నుంచి రెండోసారి గెలుపొందిన బండి సంజయ్ మంత్రిగా ప్రమాణం చేశారు. 2019లో తొలిసారి గెలుపొందిన తర్వాత తెలంగాణ బీజేపీశాఖ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని రోజుల ముందు పార్టీ అధ్యక్షుడిగా తొలగించారు. ఇక పంజాబ్ లోని లుధియానా నుంచి ఓటమి పాలైన బీజేపీ నేత రవ్ నీత్ బిట్టూకూ మోదీ తన మంత్రి వర్గంలో అవకాశం ఇచ్చారు. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి- విదిశ నుంచి గెలుపొందిన శివరాజ్ సింగ్ చౌహాన్, హర్యానా మాజీ ముఖ్యమంత్రి %-% కర్నాల్ నుంచి గెలుపొందిన మనోహర్ లాల్ ఖట్టర్‌లనూ మోదీ తన క్యాబినెట్ లోకి తీసుకున్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ నుంచి మిత్రపక్షం టీడీపీ నేతలు కే రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, బీజేపీ నేత - నర్సాపురం ఎంపీ భూపతి రాజు శ్రీనివాస వర్మనూ మోదీ తన క్యాబినెట్ లోకి తీసుకున్నారు.

# ముగిసిన తెలంగాణ గ్రూప్-1 ప్రిలిమినరీ రాత పరీక్ష



హైదరాబాద్: తెలంగాణ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 31 జిల్లాల్లోని 897 పరీక్షా కేంద్రాల్లో ఆదివారం ఉదయం 10:30 గంటల నుంచి 1గం. దాకా పరీక్ష జరిగింది. ఒక్క నిమిషం నిబంధనతో చాలామంది పరీక్ష రాలేకపోయారు. పది గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా.. ఆ అభ్యర్థుల్ని నిర్వాహకులు లోపలికి అనుమతించలేదు. దీంతో చాలామంది నిరాశతో వెనుదిరిగారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లోని 563 గ్రూప్%-%1 ఉద్యోగ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ వెలువడిన సంగతి తెలిసిందే. గతంలో రెండు సార్లు రద్దు అయిన ఈ పరీక్షను ఎట్టకేలకు ఇవాళ నిర్వహించారు. మొత్తం 4.03 లక్షల మంది అభ్యర్థులు ఈ పరీక్ష రాయాల్సి ఉండగా.. ఎంతమంది హాజరయ్యానే దానిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

### జగిత్యాలలో అభ్యర్థుల ఆందోళన

జగిత్యాల పట్టణంలో గ్రూప్-1 పరీక్షా కేంద్రం ముందు అభ్యర్థులు ఆందోళనకు దిగారు. అరగంట టైం ఉన్నా కూడా 5 నిమిషాలు మాత్రమే ఉందని ఇన్విజిలేటర్ చెప్పారని, టైం అయిపోయిందని చెప్పడంతో తొందరలో ఆన్సర్ చేశామని ఆవేదన చెందారు. న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. పోలీసులు అభ్యర్థులకు సర్దిచెప్పడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. గ్రూప్%-%1 ప్రిలిమ్స్ అభ్యర్థుల సౌకర్యార్థం ఆర్టీసీ ఆదివారం ప్రత్యేక బస్సులు నడిపింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 897 పరీక్ష కేంద్రాలకు బస్సులను నడపాల ని అధికారులను యాజమాన్యం ఆదేశించింది. హైదరాబాద్ నుంచి జిల్లాలకు శనివారం సాయంత్రం నుంచే ఎంజీబీఎస్, జేబీ ఎస్, ఉప్పల్, ఎల్బీ నగర్, ఆరాంఘర్ పాయింట్లనుంచి బస్సు సర్వీసులు నడిపింది.

### రెండుసార్లు రద్దు..

కమిషన్ తొలిసారిగా 2022 ఏప్రిల్‌లో గూప్%-%1 నోటిఫికేషన్ ఇచ్చింది. ఆ తర్వాత అదే ఏడాది అక్టోబర్‌లో ప్రిలిమ్స్ నిర్వహించి మెయిన్ పరీక్షలకు 1:50 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసింది. అయితే ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంతో ఆ పరీక్షను కమిషన్ రద్దు చేసింది. ఆ తర్వాత గతేడాది జూన్ 11న రెండోసారి ప్రిలిమ్స్ నిర్వహించగా నిర్వహణ ప్రక్రియలో లోపాలు జరిగాయంటూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించడంతో ఆ పరీక్షను రద్దు చేయాలని కోర్టు తీర్పు ఇచ్చింది. తాజాగా అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభుత్వం కమిషన్‌ను ప్రక్షాళన చేపట్టడంతోపాటు కొత్తగా 60 గ్రూప్%-%1 పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపింది. దీంతో కమిషన్ ఈ ఏడాది ఫిబ్రవరిలో కొత్తగా 563 గ్రూప్%-%1 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది.



# కేంద్రమంత్రిగా రామ్మోహన్ నాయుడు ప్రమాణం

**శ్రీకాకుళం నుంచి వరుసగా మూడోసారి గెలిచిన రామ్మోహన్**

**మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ**

**టీడీపీ నుంచి ఇద్దరికి కేబినెట్లో అవకాశం**

కేంద్రమంత్రిగా టీడీపీ నేత, శ్రీకాకుళం ఎంపీ కింజారపు రామ్మోహన్ నాయుడు ప్రమాణం చేశారు. రామ్మోహన్ శ్రీకాకుళం నుంచి వరుసగా మూడోసారి విజయం సాధించారు. ఆదివారం సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో మోదీ మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు 72 మంది కేంద్రమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. ఏపీ నుంచి రామ్మోహన్ నాయుడు కేంద్రమంత్రిగా ఇంగ్లీష్‌లో ప్రమాణం చేశారు. టీడీపీకి రెండు కేంద్రమంత్రి పదవులు ఇచ్చారు. ఏపీ నుంచి ముగ్గురికి కేంద్ర కేబినెట్లో చోటు దక్కింది. ప్రమాణ స్వీకారం అనంతరం ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. తాను ఎన్డీయే ప్రభుత్వంలో ఈరోజు కేంద్రమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశానని పేర్కొన్నారు. తనకు అవకాశం కల్పించిన ప్రధాని నరేంద్ర మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌లకు, అలాగే తనను గెలిపించి పార్లమెంట్‌కు పంపించిన ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు అంటూ రాసుకొచ్చారు.

# స్మృతివనం వద్ద రామోజీకి వీడ్కోలు.. అంత్యక్రియలు పూర్తి

**కన్నీటితో సాగనంపిన కుటుంబ సభ్యులు.. హాజరైన ప్రముఖులు, అభిమానులు**

**వందలాదిగా తరలివచ్చిన రామోజీ సంస్థల ఉద్యోగులు**



రామోజీరావు అంత్యక్రియలు ముగిశాయి. రామోజీ ఫిల్మ్ సిటీలోని స్మృతి వనం వద్ద రామోజీరావుకు కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రముఖులు కడసారి వీడ్కోలు పలికారు. రామోజీరావు కుమారుడు కిరణ్ అంతిమ సంస్కారాలు నిర్వహించారు. అధికారిక లాంఛనాల మధ్య, పోలీసుల గౌరవ వందనంతో రామోజీ అంత్యక్రియలు పూర్తయ్యాయి. రామోజీ అభిమానులు, సినీ, రాజకీయ ప్రముఖులు ఆయనకు కన్నీటితో వీడ్కోలు పలికారు. అంత్యక్రియలకు రామోజీ సంస్థల ఉద్యోగులు వందలాదిగా తరలివచ్చారు. అంతిమ సంస్కారాల్లో కిషన్ రెడ్డి, బండి సంజయ్, నారా లోకేశ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, నామా నాగేశ్వరరావు, వి.హనుమంతరావు, కేఆర్ సురేశ్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, సుజనా చౌదరి, జూపల్లి కృష్ణారావు, అరికెపూడి గాంధీ, వెనిగండ్ల రాము తదితరులు పాల్గొన్నారు.



# నరసాపురం ఎంపీ భూపతిరాజు శ్రీనివాసవర్మకు కేంద్ర మంత్రి పదవి

## ఎన్డీయే క్యాబినెట్‌లో చోటు ఖరారు

ఏపీ నుంచి మరో ఎంపీకి కేంద్రంలో మంత్రి పదవి ఖరారైంది. నరసాపురం బీజేపీ ఎంపీ భూపతిరాజు శ్రీనివాసవర్మకు కేంద్ర క్యాబినెట్ లో చోటు లభించింది. ఈ ఎన్నికల్లో బీజేపీ... టీడీపీ, జనసేన పార్టీలో కూటమిగా ఏర్పడి బరిలో దిగిన సంగతి తెలిసిందే. సీట్ల సర్దుబాటులో భాగంగా నరసాపురం లోక్ సభ స్థానం బీజేపీకి కేటాయించారు. ఇక్కడ సిట్టింగ్ ఎంపీగా ఉన్న రఘురామకృష్ణరాజుకు ఉండి అసెంబ్లీ టికెట్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో, నరసాపురం నుంచి భూపతిరాజు శ్రీనివాసవర్మ ఎంపీగా గెలిచారు. ఇప్పుడాయనను కేంద్ర మంత్రి పదవి వరించింది. శ్రీనివాసవర్మ రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగారు. 1991 నుంచి 1995 వరకు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. 1995 నుంచి 1997 వరకు భీమవరం టౌన్ బీజేపీ అధ్యక్షుడిగా వ్యవహరించారు. 1997 నుంచి 1999 వరకు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా బీజేపీ కార్యదర్శిగా పనిచేశారు. 1999 నుంచి 2001 వరకు నరసాపురం పార్లమెంటు కన్వీనర్ గా బాధ్యతలు నిర్వర్తించారు. శ్రీనివాసవర్మ పనితీరుకు మెచ్చి ఆయనను 2001లో బీజేపీ జాతీయ కార్యవర్గంలోకి తీసుకున్నారు. 2003 నుంచి 2009 వరకు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2009లో శ్రీనివాసవర్మ బీజేపీ టికెట్ పై లోక్ సభకు పోటీ చేశారు. 2010 నుంచి 2018 వరకు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. 2018 నుంచి 2020 వరకు బీజేపీ జిల్లా ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టారు. ఇక, 2020 నుంచి 2023 వరకు బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. ఇటీవలి ఎన్నికల్లో ఎన్డీయే కూటమి తరఫున నరసాపురం నుంచి బరిలో దిగి ఎంపీగా విజయం సాధించారు. ఈ సాయంత్రం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో ఆయన ప్రమాణస్వీకారం చేయనున్నారు.

# నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష నిర్వహణ ఫలితాలపై నీలినీడలు

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ మే 9 : – వైద్య విద్యలో ప్రవేశం పొందటం బై పి సి చదివిన ప్రతి విద్యార్థి కల అని అటువంటి కలను సాధించటం కోసం విద్యార్థి సంవత్సరం తరబడి లక్షలు వెచ్చించి కోచింగ్ లు తీసుకొని పరిక్షకు సిద్ధమౌతారని పరీక్షలో లీకేజి జరిగితే విద్యార్థుల ఆత్మస్థయిర్యం దెబ్బతింటుందని యంగల అమరయ్య అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి దేశావ్యాప్తముగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష నిర్వహణ ఫలితాలపై నీలినీడలు కమ్ముకొన్నాయని పరీక్ష నిర్వహించిన తీరుపై పలు అనుమాలున్నాయని, తక్షణమే కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని విద్యావేత్త దళిత మేధావుల ఫోరం కౌన్సిల్ బాధ్యులు యంగల అమరయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. నీట్ పరీక్ష వల్ల దక్షిణాది రాష్ట్రాల పిల్లలకు అన్యాయం జరుగుతుందని, పర్సెంటేజ్ ను కలిపి ర్యాంకును ఇవ్వటం ఒకరకంగా కార్పొరేట్ విద్యను ప్రోత్సహించిటమేనని, తద్వారా ప్రభుత్వ విద్యారంగం పై తీవ్ర ప్రభావం చూపిస్తుందని ప్రభుత్వ కాలేజీలలో చదివిన పేద విద్యార్థులు నష్టపోతారని, పరీక్ష నిర్వహణను ఆయా రాష్ట్రాలకు వదిలివెయ్యాలని అయన కోరారు. లోప భూయిష్టమైన నిర్వహణ వలన రాష్ట్ర విద్యార్థులు నష్ట పోతారని అన్నారు. మే 5న దేశావ్యాప్తముగా సుమారు 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను వ్రాయగా జూన్ 4 తారీఖున ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఒకే సెంటర్ నుంచి ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు. దక్షిణాది రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలనీ, ఆయా రాష్ట్రాల సిలబస్ కు అనుగుణముగా పరీక్ష



నిర్వహించడం వలన ఎక్కువ మంది విద్యార్థులు ర్యాంకులు సాధిస్తారని ఆదిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు.



## పాడి కౌశిక్ రెడ్డి వెంటనే పొన్నం ప్రభాకర్ కి బహిరంగ క్షమాపణ చెప్పాలి

జన సముద్రం న్యూస్,హుస్నాబాద్ 9:కౌశిక్ రెడ్డి బిసి మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై అసత్య ఆరోపణలు చేస్తే ఉరుకునెదిలేదు వెంటనే కౌశిక్ రెడ్డి పొన్నం ప్రభాకర్ కి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నా.కౌశిక్ రెడ్డి కళ్ళు ఉండి చూడలేని అంధత్వం ఆవహించింది ఏవో పిచ్చి కూతలు కూస్తున్నాడు అధికార దాహంతో హుజురాబాద్ నియోజకవర్గం లో నువ్వు ప్రవర్తించిన తీరు ప్రజలందరికీ తెలుసు సింగరేణికి సంబంధించి బొగ్గు నుండి వచ్చిన బూడిద పరిమితికి మించి లారీలలో ఓవర్ లోడ్ తో పోతుందని అందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి ముడుపులు ముట్టాయని కనీసం వ్యవస్థ మీద అవగాహన లేని మూరు?డు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.అసలు సింగరేణి బొగ్గు నుండి ఉత్పత్తి అయ్యే బూడిదకు టెండర్ కేంద్ర ప్రభుత్వం వేస్తుంది జాతీయ రహదారులకు బూడిదను ఉచితంగా పంపిణీ చేయాల్సి ఉంటుంది. ఇప్పుడు హుజురాబాద్ మీదుగా వెళ్లే బూడిద కూడా ఖమ్మం లోని జాతీయ రహదారుల పనికి పోతుంది.ఒకవేళ రవాణాకు సంబంధించి ఓవర్ లోడ్ తో ఒక వాహనం వెళితే అందుకు సంబంధించిన అధికారులు చర్యలు తీసుకుంటారు మీకు చేతనైతే అధికారులకు ఫిర్యాదు చేయండి.కేంద్రానికి సంబంధించిన సింగరేణి సంస్థ కు రాష్ట్ర ప్రభుత్వ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి సంబంధం లేని అంశంలో మాట్లాడిన తీరు చూస్తుంటే నిన్ను హుజురాబాద్ ప్రజలు ఎలా ఎన్నుకున్నారని ఆశ్చర్యంగా ఉంది.నువ్వు చేసిన అసత్య ఆరోపణలకు కనీస అవగాహన లేకుండా మాట్లాడిన తీరుకు ఒక అసెంబ్లీ ప్రజా ప్రతినిధిగా నువ్వు అర్హుడివి కాదు.నీలాంటి పనికిమాలిన వాళ్ళకి టికెట్ కేటాయించిన బిఆర్ఎస్ పార్టీ కూడ సమాధానం చెప్పాలి. బడుగు బలహీన వర్గాల నాయకుడైన పొన్నం ప్రభాకర్ గారిపై పదేపదే కక్షపూరితమైన వ్యవహార శైలితో నువ్వు మాట్లాడే తీరు భాష తెలంగాణ సమాజం చూస్తుంది నువ్వు పొన్నం ప్రభాకర్ గారికి వెంటనే క్షమాపణ చెప్పాలి ఇంకోసారి వారిపై అసత్య ప్రచారాలు నీకు తగిన బుద్ధి చెప్తాము .బడుగు బలహీన వర్గాల పక్షాన నువ్వు మాట్లాడిన తీరు నిరసిస్తూ హెచ్చరిస్తున్నాంభవిష్యత్తులో నీలాంటి వాళ్ళు మరొకసారి ఇలాంటి మాటలు మాట్లాడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి తస్మాత్ జాగ్రత్త కౌశిక్ రెడ్డి. హుస్నాబాద్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు ఎర్రోళ్ల చైతన్య.





## ఎమ్మెల్సీగా ఎన్నికైన తీన్మార్ మల్లన్నను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పొట్టోల శ్యామ్

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.09,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ ఉమ్మడి నల్లగొండ,వరంగల్,ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికైన తీన్మార్ మల్లన్నను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలక్రిష్ణ గౌడ్,ఎంపీటీసీ సభ్యులు గోలి నరేందర్ రెడ్డి,నాయకులు కాసుల మహేష్ గౌడ్,పంజాల ప్రవీణ్ గౌడ్, ఉప్పలంచి రమేష్, లాలయ్య,ప్రసాద్ మరియు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది



## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.09,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్:–ఉమ్మడి నల్గొండ–ఖమ్మం–వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికైన తీన్మార్ మల్లన్నని "క్యూ" న్యూస్ ఆఫీసులో కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్,ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,రాష్ట్ర హెూలీయ దాసరి సంఘం అధ్యక్షులు టంటం జహంగీర్.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్,మండల పార్టీ ఉపాధ్యక్షులు కాసుల మహేష్ గౌడ్,పంజాల శ్రీకాంత్ గౌడ్,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## రుద్రవెల్లి పాత బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.09,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలంలోని రుద్రవెల్లి పాత బ్రిడ్జి ని పరిశీలించి రోడ్డు పై సీకులు తేలి ప్రయాణీకులకు ఇబ్బంది కరంగా వున్నాయని పూర్తిస్థాయిలో మరమ్మత్తు పనులు చేయాలని అధికారులను ఆదేశించారు.మరియు కొత్త బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్థి చేస్తామని తెలిపిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్,గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్, బీబీనగర్ పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,బీబీనగర్ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి,నాయకులు దండెం ప్రభాకర్,ఆల్వా రామకృష్ణారెడ్డి,రక్తన్ని కృష్ణ, మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## సురేష్ నాయక్ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన మెట్టు శ్రీనివాస్ రెడ్డి

బీబీనగర్ మండలం నెమరగొముల మీదితండ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ జన్మదిన సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కోరిమిల్ల కృష్ణారెడ్డి,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## చర్చి నిర్మాణం కోసం రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే డా, గాదరి కిషోర్ కుమార్

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 9 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల సంగెం గ్రామంలో పునీత జోజప్ప గారి దేవాలయ నిర్మాణానికి గతంలో ఇచ్చిన మాట ప్రకారంగా 50,000 (యాభై వేల రూపాయలు ) విరాళం అందచేసిన మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిషోర్ కుమార్ ఈ సందర్భంగా చర్చి నిర్మాణానికి విరాళం అందించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ కి చర్చి నిర్మాణ కమిటీ మరియు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో.... మాజీ సర్పంచ్ ఏశమళ్ళ సుశీలసామెల్ ఎంపీటీసీ కలకోట్ల ఏలేజర్ మల్యాల రాములు, జటంగి రవి యాదవ్, ఏశమళ్ళ రామచంద్రు, ఏశమళ్ళ మాణిక్యం, చెడిపాక వెంకన్న, జటంగి మల్లయ్య, మల్యాల వెంకన్న, ఏశమళ్ళ సుధాకర్, దుబ్బాక సామెలు, దుబ్బాక విజయ్, ఏశమళ్ళ మారియ బాలరాజు, ఏశమళ్ళ సుధీర్, ఇరుగు నాగేష్, ఏశమళ్ళ శ్రీను,బొల్లెద్దు శ్రవణ్, గుంటూరు వెంకటరత్నం, పానగంటి సందీప్, జటంగి నాగయ్య, వీరబోయిన సందీప్, బొల్లెద్దు జ్యోతిబసు, ఉప్పుల నరేష్, బొల్లెద్దు రామచంద్రు, ఏశమళ్ళ బాబు, వంగూరి సోమయ్య,కలకోట్ల రవి, జటంగి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం లేని మనుషులు

జనసముద్రం ప్రతినిధి, జూన్ 9, మానవత్వం లేని మనుషులు అనగా వినడము అక్కడక్కడ మచ్చుకు కొన్ని కనిపిస్తాయి. ఒక వ్యక్తి చనిపోతే అయ్యో పాపం అంటారు. ఇరుగు పొరుగువారు గ్రామ ప్రజలు కానీ మధ్యకాలంలో మని కి ఉన్న విలువ మనుషులకు ఉండటం లేదు. గతంలో హిందూ సాంప్రదాయాల ప్రకారం కుటుంబంలో వారసుడు లేకుంటే అన్నదమ్ముల పిల్లలతో అంత్యక్రియలు పూర్తి చేసేవారు. కానీ నేడు అంత్యక్రియల్లో పాల్గొంటే అదేదో దోషం అయినట్లు వ్యవహరించడం శోచనీయం. గతంలో హిందూ సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా విలువలతో మెదిలిన కుటుంబ సభ్యులు పాశ్చాత్య పొకడలు నేర్చుకుంటున్నారు. తాజాగా మంచిర్యాల జిల్లాలోని తాండూరు మండలంలో ఒక వ్యక్తి చనిపోతే అన్నదమ్ముల కుమారులు ఉండి కూడా అంత్యక్రియలకు నోచుకోలేదు. కుటుంబంలో వారసుడు లేకపోవడంతో అనారోగ్యంతో మరణించిన తాటిపాముల రవికి ఇద్దరు కుమార్తెలు ఉండి కొడుకులు లేకపోవడంతో పెద్ద కుమార్తె తలకొరివి పెట్టాల్సి వచ్చింది. ఇది చూసి సభ్య సమాజం తల దించుకుంటుంది.



## గ్రూప్-1 పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.09,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలో గ్రూప్–1 పరీక్ష సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్,నవభారత్ కాలేజ్,మాంటిసోరి స్కూల్ లలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండాగే సందర్శించి పరీక్ష తీరును పరిశీలించారు.మొత్తం తొమ్మిది పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా జరిగిన గ్రూప్–1 పరీక్షకు 3349 మంది అభ్యర్థులకు గాను 2538 మంది అభ్యర్థులు (75.78%) హాజరయ్యారు.811 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరైయ్యారు.



## వలిగొండ బ్రిడ్జి మరమ్మత్తులు పూర్తి చేస్తాం:ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.09,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి–చిట్యాల ప్రధాన రహదారిపై వలిగొండలోని మూసి బ్రిడ్జి మరమ్మత్తుల పనులను త్వరలో పూర్తి చేస్తామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.ఆర్ అండ్ బి అధికారులతో ఆయన బ్రిడ్జిపై ఉన్న సమస్యలను పరిశీలించి సమస్యలు పరిష్కారమయ్యేల పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.గత ప్రభుత్వంలో బ్రిడ్జిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ లేకపోవడంతో సమస్య నెలకొందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్,జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.




# పరీక్ష కేంద్రాల వద్ద భారీ బందోబస్తు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.09,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి శివారులో గల వెన్నెల కళాశాలలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రూప్- 1 ప్రిలిమినరీ పరీక్ష సందర్భంగా పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశారు.పరీక్షా కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షకు హాజరైన అభ్యర్థుల వద్ద హాల్ టికెట్,గుర్తింపు కార్డును పరిశీలించి పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు.

# భాగం భాగేశ్వరరావుకు నివాళులర్పించిన డాక్టర్ వాసిరెడ్డి రామనాధం.



బోనకల్ మధిర నియోజకవర్గం ఖమ్మం జిల్లా జనసముద్రం న్యూస్ మే 9:- తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు ఆళ్లపాడు మాజీ ఎంపీటీసీ, బోనకల్ మాజీ వైస్ ఎంపీపీ, భాగం రమేష్ తండ్రి తెలుగుదేశం సీనియర్ నాయకులు, 1982 వ సంవత్సరం నుండి తెలుగుదేశం పార్టీలో పనిచేసిన భాగం బాగేశ్వరరావు అకాల మరణం చెందగా, ఆదివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, డాక్టర్ వాసిరెడ్డి రామనాథం వారి పార్థివ దేహాన్ని సందర్శించి, తెలుగుదేశం జెండా కప్పి ఘన నివాళు లర్పించారు. వారి వెంట మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, తెదేపా నాయకులు సాదినేని హనుమంతరావు, భోజడ్ల అప్పారావు, మరీదు బరకయ్య నందమూరి సత్యనారాయణ, మంద నరేందర్, పారా వెంకటేశ్వరరావు, తూము పురుషోత్తమ్, కావూరి జనార్దన్ రావు, కావూరి శంకర్రావు, బొబ్బిళ్ళ తిరుపతయ్య, వడ్డెబోయిన సాయి, మేడేపల్లి కోటేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు పారా లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.



# మద్యం ప్రియులకు శుభవార్త..

జనసముద్రంన్యూస్, జూన్ 9. ఏపీ లో మద్యం పాలసీపై సియంఓ లో వాడి వేడి చర్చ జరిగింది. తుది నిర్ణయం కోసం ఈనెల 14వ తేదీన ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వనుంది. ప్రస్తుతం ఉన్న మద్యం పాలసీని రద్దు చేసి కొత్త పాలసీని ముందుకు తేనున్న నూతన ప్రభుత్వం. ఇప్పుడున్న డిస్టలరీస్ లైసెన్సులన్నింటినీ రద్దు చేయనుంది . రాష్ట్రంలో ఉన్న 3600 మద్యం దుకాణాలకు టెండర్ సిస్టం ద్వారా అనుమతులు ఇవ్వనున్నారు. టెండర్ విధానంలో రూరల్ ప్రాంతంలో ఒక షాప్ కి 45,000గా అర్బన్ ఏరియాలో 55,000 రూపాయలు డిపాజిట్ చేసే విధంగా కట్టిన పైకము తిరిగి చెల్లించరు . కల్తీ లేని మద్యాన్ని, తిరిగి పాత బ్రాండ్లను వినియోగదారుడికి అందించే విధంగా మార్పులు చేయనుంది. గత ప్రభుత్వంలో ఊరు పేరు లేని డిస్టలరీస్ కు పర్మిషన్ ఇవ్వడంతో ఇష్టారాజ్యంగా దోపిడీ చేసిన జగన్ ప్రభుత్వం , దీనిపై ఎంక్వయిరీ కూడా వెయ్యడం జరుగుతుందని తెలియజేయడం జరిగినది.

# లోక్‌సభ స్పీకర్‌గా దగ్గుపాటి పురందేశ్వరి?



జనసముద్రంన్యూస్, జూన్ 9, అమరావతి .ఏపీ లోక్‌సభ స్పీకర్‌గా ఎవరిని ఎంపిక చేయాలనే దానిపై బీజేపీ ఫోకస్ పెట్టింది. అయితే ఈ పదవి తమకే కావాలని బీజేపీని టీడీపీ గతంలో కోరింది. అయితే ఈ సారి లోక్‌సభ పదవి మహిళలకే కేటాయించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. లోక్‌సభ స్పీకర్‌గా పురందేశ్వరి పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. దీనిపై త్వరలో క్లారిటీ రానుంది.



# చిన్నారిని ఆశీర్వదించిన బొక్క జైపాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.09,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో రిపోర్టర్ గోసుకొండ సంజీవరావు మనుమరాలు తొట్టెల కార్యక్రమానికి బీబీనగర్ మండల మాజీ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పడమటి సోమారం మాజీ సర్పంచ్ తలబోయిన జంగయ్య యాదవ్,చిన్నరావులపల్లి మాజీ ఉపసర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలను దేవేందర్ రెడ్డి,బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో అర్బన్ కాలనీ

- ఆసియా ఖండంలోనే అతిపెద్ద కాలనీగా గుర్తింపు
- ఎన్నికల సమయంలో తప్ప మిగతా సమయంలో కనిపించని ప్రజా ప్రతినిధులు
- ఎండి జహంగీర్ (సిపిఎం జిల్లా కార్యదర్శి)



యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.09,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి:-ఆసియా ఖండంలోనే అతిపెద్ద కాలనీగా గుర్తింపు పొందిన అర్బన్ కాలనీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు.ఆదివారం సిపిఎం భువనగిరి మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో అర్బన్ కాలనీ సందర్శించి అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని మొదటి వార్డు అయిన అర్బన్ కాలనీ సమస్యలకు నిలయంగా మారి కాలనీవాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు.పాలకులు మారుతున్న అర్బన్ కాలనీవాసుల జీవితాలు మారడం లేదని వారు అన్నారు.కాలనీకి డ్రైనేజీ సౌకర్యం లేక,మంచినీటి సౌకర్యం లేక రోజువారి కార్యక్రమాల కోసం వాడుకునే నీటిని రోడ్లమీద వదలడం వల్ల నీరంతా ఒకే చోట చేరి మురికి కుంటలాగా మారి దోమలు అధికమై రాత్రి సమయంలో దోమలతో కాలనీ మొత్తం గడపవలసిన పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రైల్వే స్టేషన్ నుండి అర్బన్ కాలనీకి వెళ్లే అండర్ గ్రౌండ్ రోడ్డు గతంలో ఎన్నికల సమయంలో మరమ్మత్తులు చేసినట్టుగా చేసి ఇప్పటివరకు దాన్ని పూర్తి చేసిన పరిస్థితి లేదని,రాత్రి సమయాలలో మహిళలు నిత్యవసరాల వస్తువుల కోసం రోడ్డు దాటి భువనగిరి కేంద్రానికి వచ్చే పరిస్థితి లేదని వారన్నారు.రాత్రి సమయంలో ఆరోగ్యపరమైన సమస్యలు వస్తే రైల్వే గేట్ ఉండడం తొందరగా హాస్పటల్ కు చేరుకోలేక చికిత్స అందక అనేకమంది ప్రాణాలు పోయిన పరిస్థితి ఉందని వారు అన్నారు.గతంలో కాలనీ నిర్మాణం చేస్తున్న క్రమంలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ ను నామమాత్రపు మరమ్మత్తులు చేసి కాలనీలో జనాభా పెరిగిన ఇప్పటివరకు నూతనంగా జనాభాకు అనుగుణంగా వాటర్ ట్యాంకును ఏర్పాటు చేసిన పరిస్థితి లేదని,అదేవిధంగా డ్రైనేజీ ఏర్పాటుచేసిన నైపుణ్యం కలిగిన ఇంజనీరు సలహా లేకపోవడం వల్ల వర్షాలు వస్తే ఎక్కడికక్కడ వర్షపు నీరు నిలిచి చిన్నపాటి చెరువు లాగా అర్బన్ కాలిని అంతా మారే పరిస్థితి వస్తుందని వారన్నారు.సమస్యలు పరిష్కరించాలని అనేకసార్లు స్థానిక ప్రజాప్రతినిధులకు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకునే నాధుడు లేడని వారు అన్నారు.వెంటనే అర్బన్ కాలనీ సమస్యలు జిల్లా కలెక్టర్,మున్సిపల్ అధికారులు గుర్తించి సమస్యలు పరిష్కారం చేయాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో దఫళ వారి కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.వీరితో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ,పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్,పట్టణ కార్యదర్శులకు సభ్యులు బందెల ఎల్లయ్య,మాతయ్య,ఓవల్ దాస్ అంజయ్య ఉన్నారు.

# ఏ.పి.ఓ, టి.ఏ, ఎఫ్.ఏ లు నిర్లక్ష్యం - ఉపాధి హామీకి గండి.

**గత రెండు సంవత్సరాల ఉపాది హామీ పనుల బిల్లులు చెల్లించాలి.**

**ఏ.పి.ఓ, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ లను తొలగించాలి.**





జనసముద్రం న్యూస్.పాచిపెంట మండలం. తేదీ : 9 జూన్ 2024.గత రెండు సంవత్సరాల క్రిందట చేసిన ఉపాధి పనులకు బిల్లులు చెల్లించలేదు అప్పటినుండి నేటి వరకు పనులు ఇవ్వనందున సి.ఐ.టి.యు, గిరిజన సంఘం ఆధ్వర్యంలో సీతంపేట ముఖిలి చింత జోరు చెరువు వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పాచిపెంట మండలం, పాంచాలి పంచాయితీ,సీతంపేట గిరిజన గ్రామానికి డుంబిరి లచ్చయ్య, సాంబయ్య రూడిజన్ని సోమయ్య, గంగరాజు,తవిటియ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలు దాటిన మా గ్రామానికి ఉపాధి పనులు ఇవ్వలేదని ఒక్కసారి కూడా ఫీల్డ్ అసిస్టెంట్ మా గ్రామానికి రాలేదని ఫీల్డ్ అసిస్టెంట్ నిర్లక్ష్యం వలన రెండు సంవత్సరాల కిందట ముఖసచింత జోరు చెరువు మరియు బొడ్డమాను జోరు చెరువు పనులలో దాదాపు నాలుగు వారాలు మా గ్రామంలో ఉన్న గిరిజనులమంతా పనిచేసిన నేటికీ డబ్బులు చెల్లించకపోవడం బాధకరం మరియు అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోలేదని అలాగే ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోలేదని మా గ్రామానికి ఒక్కసారి కూడా రాలేదని ఫీల్డ్ అసిస్టెంట్ నిర్లక్ష్యం వలన మేము పనులు లేకుండా ఉపాధి లేకుండా పస్తులతో ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడిందని ఇటువంటి పరిస్థితుల్లో మా గ్రామానికి పనులు కల్పించి ఆదుకోవాలని మాకు రావలసిన బకాయి ఉపాధి డబ్బులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీ.ఐ.టీ.యూ నాయకులు కోరాడ ఈశ్వరరావు గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిష్టాత్మకమైన ఉపాధిహామీ చట్టాన్ని సక్రమంగా అమలు చేసే బాధ్యత అధికారులు తీసుకోవాలని 2005లో ఎర్రజెండా నాయకత్వంలో వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రం ఒకపక్క నిర్వీర్యం చేస్తుంటే కొంతమంది అసమర్థత అధికారులు నిర్లక్ష్యం వలన గిరిజన ప్రాంతాల్లో ఉపాధిని సక్రమంగా అమలు చేసుకోలేక తీవ్రమైన కష్టాలు,బాధలు పడుతున్న పరిస్థితి ఏర్పడిందని ఇకనుంచి ఇటువంటి ఇబ్బందులు లేకుండా ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఫీల్డ్ పని విధానం పై జిల్లా అధికారులు చర్చించి అధికారులు సీతంపేట గ్రామానికి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సమస్యపై త్వరలో ఎం. పి.డి.ఓ కార్యాలయం వద్ద ఆందోళన చేపడుతామని కూడా తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజనులు పాల్గొన్నారు.

# చౌడాపూర్ మండలనికి బస్సు సౌకర్యం కల్పించండి.. రోడ్డు సౌకర్యం ఉన్న బస్సు సౌకర్యం లేదు



చౌడాపూర్ మండల ప్రతినిధి జూన్ 09/జనసముద్రం న్యూస్ :మండల కేంద్రంతో పాటుగా మండల పరిధిలోని వివిధ గ్రామాల విద్యార్థులు జూన్ 12 తారీకు వచ్చేసింది.మేము పాఠశాలలకు,కళాశాలలకు ఎలా వెళ్లాలని ఆందోళన చెందుతున్నారు.బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులతో పాటు,పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పల్లెవెలుగు బస్సులు పల్లెలకు కాకుండా పట్టణాలకే పరిమితమవుతున్నాయి. దీంతో పల్లె ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి రవాణా సౌకర్యంలేక ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో ప్రయాణికుల బాధలు వర్ణణాతీతం.మండలం నుంచి ప్రజలు,విద్యార్థులు కుల్కచర్ల,నవాబుపేట్,పరిగి,మహబూబ్ నగర్,షాద్నగర్ తదితర ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు.అయితే సరియైన బస్సు సౌకర్యం లేకపోవడంతో వారు ఇతర ప్రాంతాలకు రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు పడుతున్నారు.పల్లెలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు ఆటోల కోసం పడిగాపులు కాస్తుంటారు. లేదంటే కాలినడకనే ప్రయాణం చేయాల్సి ఉంటుంది.ఇక వర్షాకాలంలో ప్రయాణికుల బాధలు వర్ణణాతీతం.గ్రామాల స్టేజీల నుంచి గ్రామంలోకి వర్షంలోనే నడుచుకుంటూ రావాల్సి వస్తోంది.ఆటోలనే నమ్ముకున్న ప్రయాణికులు...గ్రామాలు బాగుపడాలంటే ఆ గ్రామాల్లో ప్రధానంగా రోడ్డు,రవాణా సౌకర్యం ఉండాలి.ఒక గ్రామానికి ఇంకో గ్రామానికి మధ్య అనుసంధానం చేసేది రవాణా వ్యవస్థనే.కానీ పాలకుల నిర్లక్ష్యం,అధికారుల వైఫల్యం వల్ల మండల కేంద్రంతో పాటు చాలా గ్రామాలకు సరైన రవాణా సౌకర్యం లేదు.బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు ఆటోలను నమ్ముకుని ప్రయాణించాల్సి వస్తోంది.బస్సు సౌకర్యం లేక ప్రయాణికులు ఆటోల్లో ప్రయాణించాల్సి వస్తోంది. దీంతో వృద్ధులు మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. ఇట్టి విషయం పైన అధికారులు, ఆర్టీసీవారు స్పందించి గ్రామాల్లో బస్సు సౌకర్యం కల్పించాలి.ఆర్థికంగా నష్టపోతూ అష్టకష్టాలు పడుతున్నా విద్యార్థులు.మండలాల పరిధిలోని మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం ఉన్నా ఆర్టీసీ అధికారులు బస్సులు నడప కపోవడంతో ప్రజలు,విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.బస్సు సౌకర్యం లేకపోవడంతో కళాశాలలకు, పాఠశాలలకు సమయానికి రాలేక,ఆర్థికంగా నష్టపోతూ విద్యార్థులు అష్టకష్టాలు పడుతున్నారు.దీంతో ప్రజలు, విద్యార్థులు ఆటోలలో వ్యయ, ప్రయాసల కోర్చి ప్రయాణం చేస్తూ ఇబ్బంది పడుతున్నారు. బస్సులు నడపాలని అధికారులకు ఎన్నో సార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని గిరిజన ప్రజలు,విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల్లో బీటీ రోడ్డు సౌకర్యం ఉన్నా బస్సు సౌకర్యం లేదు...మండల కేంద్రంతో పాటు గ్రామాలకు బీటీ రోడ్డు సౌకర్యం ఉన్నా పల్లెవెలుగు బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారి పై బస్సులు నడపడానికి ఎటువంటి ఇబ్బంది లేదు.ఈ రహదారి పై బస్సులు నడిపితే మండల కేంద్రంతో పాటు ఆయ గ్రామాల ప్రజలకు,గిరిజన ప్రజలకు ప్రయాణం సులువు అవుతోంది.బిఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యార్థులకు తప్పని కష్టం..గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కళాశాల,పాఠశాల విద్యార్థులు అధికారులకు ఎన్ని సార్లు మోరపెట్టుకున్న విద్యార్థుల కష్టాలు ఎవ్వరు పట్టించుకోలేదు..బస్సు సౌకర్యం కల్పించలేదు.కాంగ్రెస్ పాలనలో అయినా విద్యార్థుల కష్టం తిరునా...ఇప్పుడున్నా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అయిన విద్యార్థుల కష్టాలు తిరునాని విద్యార్థులు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్నారు.కొద్ది రోజుల క్రితం జనసముద్రం న్యూస్,ద్వారా షాద్నగర్ నుండి చౌడాపూర్ మండలానికి బస్సు సౌకర్యం కల్పించారు.అలాగే కుల్కచర్ల నుండి నవాబుపేట్ వరకు బస్సు సౌకర్యం కల్పిస్తే విద్యార్థులకు,ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని విద్యార్థులు,ప్రయాణికులు కాంగ్రెస్ పార్టీ నాయకులను కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 9 మహబూబాబా జిల్లా కేంద్రంలోని .తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోనినేడు బోర్రాజు లింగన్న ఉద్యమకారుల ఫోరం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలోని ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఎన్నికల కోడ్ ముగిసినందున ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను 250 గజాల ఇంటి స్థలంతో పాటు 25 వేల రూపాయల పెన్షన్ మిగతా రాయితీలు ఇచ్చి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ధరం సోత్ నారాయణ సింగ్ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వెంటనే 250 గజాల ఇంటి స్థలంతో పాటు 25 వేల పెన్షన్ వెంటనే అమలు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలోని ఉద్యమకారులు గుంజ హనుమంత్ . భూక్యా రమేష్ . వీరబోయిన నరేష్ యాదవ్ భూక్యా రాము నాయక్.శోభన్ బాబు. తదితరులు పాల్గొన్నారు



# రైల్వే కోడూర్ 20 ఏళ్ల చరిత్రను తిరగ రాసిన ముక్కారూపానంద రెడ్డి

చిట్వేలి జనసముద్రం జూన్ 7 అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రైల్వే కోడూరు నియోజవర్గం గత 20 వెళ్ళగా వైఎస్ఆర్ సీపీకి కంచుకోటగా ఉంది ఆ కంచుకోట ను బద్దలు కొట్టిన ముక్క కుటుంబం సభ్యులు చరిత్రను తిరగ రాయడం విశేషం 2004 నుండి 2024 వరకు రైల్వే కోడూరు నియోజవర్గం వైఎస్ కుటుంబానికి కంచుకోటగా ఉన్నది 2004లో కాంగ్రెస్ అభ్యర్థి జీ వి ప్రసాద్ 2009 నుంచి 2024 వరకు 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగాను 2012 ఉప ఎన్నికల్లో నుంచి వైఎస్ఆర్ సీపీ అభ్యర్థిగాను పోటీ చేసి గెలుపొందడం జరిగింది తాజా మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు 2024 సార్వత్రిక ఎన్నికలలో హెూరాహెూరి పోరు ఉమ్మడి అభ్యర్థి అరవ శ్రీధర్ విజయం సాధించడం అందరికీ తెలిసిన విషయమే ఈ విజయానికి ముఖ్య పాత్ర ముక్క కుటుంబ సభ్యులు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ముక్క రూపానంద రెడ్డి ఇన్చార్జి బాధ్యతలు తీసుకున్న తర్వాత ఎలాగైనా ఈసారి రైల్వేకోడూరులో జెండా ఎగరవేసి టిడిపి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి గిఫ్ట్ గా ఇవ్వాలని కంకణం కట్టుకొని తన కుటుంబం సభ్యులు మొత్తం ముక్కా వరలక్ష్మి. సాయి వికాస్ రెడ్డి శిరీష రెడ్డి.సాయి విశాల్ రెడ్డి . రిషిక రెడ్డి. మరియు నియోజకవర్గంలోని బంధు వర్గాన్ని పాత మిత్రులను రంగం దిగి టిడిపి ఇన్చార్జిగా ఉన్న రూపానంద రెడ్డి టిడిపి జనసేన బిజెపి ముఖ్య నాయకులు



టిడిపి నాయకులు బత్యాల చంగల్ రాయుడు కస్తూరి విశ్వనాథ నాయుడు కట్ట బాలాజీ జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర బిజెపి నాయకులు చెంగల్ రాజు జై భరత్ రెడ్డి కలుస్తూ మద్దతు కూడగట్టుకుని ఉమ్మడి కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్ గెలుపుకు కృషి చేశారు కట్ట నారాయణ నాయుడు తర్వాత టిడిపిని విజయ బాటలో నడిపించిన ఘనత ఒక ముక్క కుటుంబ సభ్యులకి దక్కుతుంది

# రైతు బ్రతుకే దేశ ప్రగతి

జన సముద్రం న్యూస్,09జూన్,అనంతపురం.రైతు అంటే వ్యవసాయం వ్యవసాయం అంటే రైతు.రైతు లేకపోతే ఏ దేశమైనా ప్రగతిని సాధించలేదని వక్తలు అభిప్రాయపడ్డారు.ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో మార్తాటి ఈశ్వరీ గోపాలరావు రచించిన " రైతు మా రాజు "పుస్తకావిష్కరణ సభ స్థానిక ఎన్జీవో హెూం లో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు జి బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగింది.ప్రముఖ కవి విమర్శకులు పుస్తక సమీక్షకులు ఆయన తూముచర్ల రాజారామ్ మాట్లాడుతూ రైతు మారాజు కావ్యం నిండా నిరంతరం కష్టపడే రైతు జీవితం , మట్టి వాసన, పల్లెటూరు సోయగాలు, రైతును ముడిపెట్టిన జీవితం కనిపిస్తుంది అన్నారు.ఆచార్య బాలసుబ్రమణ్యం ప్రసంగిస్తూ ఈ కావ్యం ద్వారా రైతు నూతన సాంకేతిక వ్యవసాయంలో నవీన పద్ధతుల్ని చేపట్టాలని రచయిత కోరుకుంటారు. అన్నారు.ముఖ్య అతిథి పుస్తకావిష్కర్త అయినజనప్రియ కవి ఏలూరు యంగన్న ప్రసంగిస్తూ.. రైతు మారాజు కావ్యం పశు సంపద దేశ సంపద గా కీర్తిస్తాడు రచయిత , ఎరువుల కల్తీని ఎండగడతాడు రచయిత అని కొనియాడారు. గౌరవ అతిథిగా హాజరైన సి రాము ప్రసంగిస్తూ గోపాల్ రావు గారు కవి మాత్రమే కాదని మంచి సామాజిక నాటకాలు రాసి ప్రజలలో చైతన్యవంతం కలిగించాడని కొనియాడారు.రైతు మారాజు రచయిత మార్తాటి ఈశ్వరీ గోపాలరావు తన స్పందన తెలియజేస్తూ ... కరువుకు కారణం వర్షాలు రాకపోవడమే కాదు కర్షక వృత్తి భంగం కావడమే అని తెలియజేస్తూ ఏ దేశం అయితే రైతును గౌరవిస్తుందో ఆ దేశం అభివృద్ధి చెందుతుంది అన్నారు..స్పందన అనంత కవులు వేదిక ప్రధాన కార్యదర్శి వి చంద్రశేఖర శాస్త్రి , తెలుగు వెలుగు వ్యవస్థాపక అధ్యక్షులు టీవీ రెడ్డి, ప్రసంగించారు.కార్యక్రమం ప్రారంభంలో అవిశ్రాంత



అక్షర యోధుడు, తెలుగువారి ఆత్మ బంధువు , బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన రామోజీరావు మరణం పట్ల సంతాపం ప్రకటించి మౌనం పాటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం అనంతపురం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నానీల నాగేంద్ర, పూజారి ఈరన్న, గంగిరెడ్డి అశ్వర్థ రెడ్డి, సౌరపు గోవిందరాజులు, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు, ఎస్ ఎం భాష, తరిమెల అమర్నాథ్ రెడ్డి, ఒంటెద్దు రామలింగారెడ్డి, డాక్టర్ అంకె రామలింగమయ్య, , ఆల్ ఇండియా రేడియో హేమంత్ రాజు, దాసన్న గారి కృష్ణమూర్తి, కే. అల్తాఫ్ , యం.సాంబశివుడు, కె.సుబ్బరాయుడు మరియు టి ఈశ్వరి గోపాలరావు గారి కుటుంబ సభ్యులు తదితరులు హాజరై సభను విజయవంతం చేశారు .





# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ జూన్ 9:మంత్రి పోన్నం ప్రభాకర్ మీద నిన్నా పాడి కౌశిక్ రెడ్డి చేసినటు వంటి అనుచిత వ్యాఖ్యలను నిరశిస్తూ, ఆదివారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ తరుపున కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్ సొల్లు బాబు కొలిపాక శంకర్ సందమల్ల బాబు నేరేళ్ళ మహేందర్ గౌడ్ పానుగంటి కిరణ్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి మిడిదొడ్డి రాజు ప్రతాప నాగరాజు బండారి సదానందం కాంగ్రెస్ పార్టీ మండల మహిళా కాంగ్రెస్ నాయకురాల్లు లంకదాసరి లావణ్య యేముల పుష్పలత జుపాక మల్లీశ్వరి ఆలేటి సుశీల కుర్ర శ్రీనివాస్ మిడిదోడ్డి అమర్ ఏర్ర కుమార్ యండి చాంద్ పాషా సమ్మెట సంపత్ పుల్ల రాధ ఉడుత ప్రణయ్ కొమటి శ్రీనివాస్ గంటా కిరణ్ రెడ్డి తొగరు భిక్షపతి చట్లా అన్వేష్ మోరె తిరుపతి కడారి తిరుమల చల్లూరి విష్ణువర్ధన్ లక్ష్మీ జుపాక సదానందం కుర్ర శ్రీనివాస్ గౌడ్ గడ్డం రాఘవేంద్ర కుమార్ యండి రియాజ్ రాజ్ కుమార్ వినోద్ రెడ్డి రామచంద్రం తదితరులు పాల్గొన్నడం జరిగిందిలి

# నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ పై విచారణ జరపాలి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ,వుట్కూరి ప్రణీత్ గౌడ్, భాష బోయిన సంతోష్



ఎల్కతుర్తి జూన్ 9 జన సముద్రం న్యూస్ఎల్కతుర్తి మండల కేంద్రంలోని దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని, మే 5న పరీక్షను నిర్వహించడం జరిగింది.దాదాపు దేశ వ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారు. ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం మరల వారి యొక్క పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన వారి అనుమానాలకు బలాన్నిస్తుంది. కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలనీ దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వానికి చెప్పిన కూడా వారి మాటని పెడచెవిన పెట్టి, నిర్లక్ష్యం చేయడం ద్వారా వేలాది మంది ప్రతిభగల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై, పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచేతవిచారణ జరిపించాలని వుట్కూరి ప్రణీత్ గౌడ్, భాష బోయిన సంతోష్ లు డిమాండ్ చేయడం జరిగింది.



# నందవరం మైత్రి పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ 09ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెద్దఓరంపాడు పంచాయతీ పాపిరెడ్డి పల్లె గ్రామ వాస్తవ్యులు ఆంధ్రప్రదేశ్ టిడిపి బీసీ సంఘం యువ నాయకులు రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి బీసీ యువనాయకులు మరియు పెద్దఓరం పాడు పంచాయతీ కీర్తిశేషులు డాక్టర్ నందవరం శంకర్ నారాయణ గారి కుమారుడు ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ శ్రీ నందవరం వెంకటేశ్వర ప్రసాద్ వారి కుమార్తె చిన్నారి నందవరం మైత్రి పుట్టినరోజు సందర్భంగా 09/06/2024 ఆదివారం ప్రత్యేక స్పెషల్ భోజనాలను చిన్నారులకు వృద్ధులకు బాల బాలికలకు దివ్యాంగులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు చిన్నారి నందవరం మైత్రి ఆయుర్ ఆరోగ్యాలతో గొప్ప సరస్వతీ దేవి పుత్రిక అవ్వాలని జీవనజ్యోతి ఆనంద నిలయము నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ పేరుపేరునా ప్రత్యేకమైన పుట్టినరోజు శుభాకాంక్షలు చిన్నారి నందవరం మైత్రికి తెలిపారు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు



# తుంగతుర్తిలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం.

## జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలకు 50 వేల విలువగల సామాగ్రిని పంపిణీ.

## పాఠశాలలో చదివి ఎదిగి పాఠశాలకు సహకారం అందించడం మా అదృష్టం.

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 9 జన సముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో1983-1984 లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి జీవితములో ఎదిగి తిరిగి పాఠశాలకు తమ వంతు సహకారంగా 50వేల రూపాయల విలువగల కంప్యూటర్ డ్రమ్స్ ను పాఠశాలకు పంపిణీ చేసి ఒకరుకొకరు పలకరించుకొని తమ జీవితంలో జరిగినటువంటి అనుభవాలను తెలుపుకుంటూ ఆనాడు పాఠశాలలో విద్యాభ్యాసం నేర్పిన ఉపాధ్యాయులను శాలువా మెమొంటాలతో ఘనంగా సన్మానించి, ఆటపాటలతో మరొకమారు విద్యార్థులు మునిగి పోయారు కార్యక్రమంలో.... పూర్వపు విద్యార్థులైన సంకినేని గోపాలరావు మద్ది కుంట్ల ఎల్లయ్య. రచ్చ చంద్రమౌళి రుద్ర వెంకన్న ఉప్పలయ్య పోలేపాక వీరమల్లు చిన్ననాటి మిత్రులు, గురువులు పాల్గొన్నారు.





# ఎన్టీఆర్, జియమ్ సి బాలయోగి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించిన టిడిపి నాయకులు

జనసముద్రం న్యూస్ కైకలూరు, జూన్ 9.ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం కైకలూరు తహసీల్దారు కార్యాలయ ఆవరణలో పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత తెలుగు వారి ఆత్మగౌరవం,తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు " నందమూరి తారక రామారావు - లోక్ సభ మాజీ స్పీకర్ జి.యమ్.సి బాలయోగి విగ్రహాలకు ముసుగు తీసి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నియోజకవర్గ టిడిపి కో- కన్వీనర్ బొమ్మనబోయిన విజయలక్ష్మీ,జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కె.కె.బాబు,పట్టణ అధ్యక్షులు యమ్.డి.జానీ,తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పి.రాధకృష్ణ,జిల్లా టిడిపి రజక సాధికారిక డైరెక్టర్ కంచర్ల రామకృష్ణ,మండల టిడిపి ఉపాధ్యక్షులు యమ్.డి.ఉస్మాన్,ముంగర మయూరి,పెచ్చెట్టి శ్యామలరావు,నంగెడ్డ పవన్ పాల్గొన్నారు.



# ఈనాడు సంస్థల అధినేత రామోజీరావుకు ఘన నివాళి: అంద్రాజు శ్రీనివాసరావు

జనసముద్రం న్యూస్,కలిదిండి, జూన్ 9.ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతి చాలా దురదృష్టకరమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో రామోజీ రావు చిత్రపటమునకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ పత్రిక రంగంలో నూతన వరవడి సృష్టించి తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి రామోజీరావు అని తెలిపారు. ఒక చిన్న పల్లెటూరులో జన్మించి అలుపెరగని కృషి పట్టుదల పోరాటంతో అంచెలంచెలుగా ఎదిగి పత్రికాధిపతిగా అనేక విజయాలు సాధించి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిత్యం శ్రమించిన రామోజీరావు మనల్ని విడిచి వెళ్లడం అత్యంత బాధాకరమని తెలిపారు. భారత ప్రభుత్వంచే పద్మ విభూషణ్ అవార్డు అందుకున్న ఘనత రామోజీరావుదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమణి పాండురంగారావు, కోకా తాతయ్య, ఒడుగు గణపతి, దున్న సత్యనారాయణ, రాజనాల పరుశురామయ్య, తిరుమని నాగరాజు, తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు, వాతాడి రాంబాబు, బలగం పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# సాగర్ మాత ఆలయంలో మొక్కు తీర్చుకున్న జమ్మలమడక ఎస్సీ యూత్ కుర్రాళ్ళు

కాకతీయన్యూస్, జూన్ 9, పల్నాడు జిల్లా, మాచర్ల రూరల్. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి గెలుపు కొరకు కష్టపడి, బ్రహ్మారెడ్డి గెలిస్తే సాగర మాత ఆలయానికి వచ్చి మొక్కుబడిగా రెండు యాటలను దేవునికి సమర్పించి మొక్కుబడి తీర్చుకుంటామని జమ్మలమడక ఎస్సీ యూత్ కుర్రాళ్ళు ఎన్నికల ముందు మొక్కుకున్నారు. అనుకున్నట్లే పలనాటి పులి జూలకంటి బ్రహ్మారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవడంతో జమ్మలమడక ఎస్సీ యూత్ వారు అన్నమాట నిలబెట్టుకోవడం కోసం సాగర్ మాత ఆలయంలో ఆదివారం రెండు యాటలను సమర్పించినారు. అక్కడ ఇందు ఆరగించి మంచి మనసుతో టిడిపి కుటుంబ సభ్యులందరికీ మంచి జరగాలని కోరుకున్నారు. మా నాయకుడు నారా చంద్రబాబునాయుడు, జూల కంటి బ్రహ్మ రెడ్డి నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని, ఇలాగే అందరికీ మంచి చేయాలని దేవుని ప్రార్థించడం జరిగింది.

# బల్క్ డిపాజిట్ పరిమితి 3 కోట్లు

**8వ'సారీ' కీలక వడ్డీరేట్లు యథాతథం**

**ఆర్బీఐ ద్వైమాసిక ద్రవ్యసమీక్షలో నిర్ణయం**

**యూపీఐ లైట్ సేవలు విస్తృతం**

**వృద్ధిరేటు అంచనా 7.2 శాతానికి పెంపు**




ముంబై: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) బల్క్ ఫిక్స్‌డ్ డిపాజిట్లకున్న పరిమితిని రూ.3 కోట్లకు పెంచింది. శుక్రవారం ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) రెండో ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఇక్కడ వెల్లడించారు. ఈ క్రమంలోనే ఇప్పటిదాకా రూ.2 కోట్లుగానే ఉన్న బల్క్ ఎఫ్‌డీల పరిమితిని రూ.3 కోట్లకు పెంచినట్టు చెప్పారు. ఈ నిర్ణయం బ్యాంకుల అసెట్ లయబిలిటీ మేనేజ్‌మెంట్‌ను మెరుగుపర్చగలదన్నారు. కాగా, రిటైల్ టర్మ్ డిపాజిట్ల కంటే ఈ బల్క్ ఎఫ్‌డీలపై వడ్డీరేట్లు కాస్త ఎక్కువగా ఉంటాయి. ఆయా బ్యాంకులు ఈ డిపాజిట్లపై వివిధ రకాల వడ్డీరేట్లను ఆఫర్ చేస్తుంటాయి. దీంతో డిపాజిట్‌దారులకు తాజా నిర్ణయం కలిసి రానున్నది. ఇదిలావుంటే ఇకపై షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు (ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మినహా), స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లోని రూ.2 కోట్లదాకా ఉన్న సింగిల్ రుపీ టర్మ్ డిపాజిట్లు కూడా రిటైల్ ఎఫ్‌డీల్లో భాగమేనని దాస్ వెల్లడించారు.

**6.5 శాతం వద్దే రెపో**

కీలక వడ్డీరేట్లను ఊహించినట్టుగానే వరుసగా ఎనిమిదోసారీ ఆర్బీఐ యథాతథంగానే ఉంచింది. రెపో రేటును 6.50 శాతం వద్దే ఉంచినట్టు గవర్నర్ దాస్ పేర్కొన్నారు. ఆరుగురు సభ్యులున్న మానిటరీ పాలసీ కమిటీలో మెజారిటీ సభ్యులు వడ్డీరేట్లను ఈసారి కూడా ఎక్కడివక్కడే ఉంచాలన్నారు. అయితే గతంతో పోల్చితే మాత్రం వడ్డీరేట్లను తగ్గించాలన్నవారి సంఖ్య పెరిగింది. పోయినసారి సమీక్షలో ఒక్కరే వడ్డీరేట్లను తగ్గించాలనగా, ఈసారి ఇద్దరన్నారు. గోయల్, వర్మ వారిలో ఉన్నారు. గవర్నర్ దాస్‌తోపాటు శశాంక, రాజీవ్, మైఖెల్ వడ్డీరేట్లను అలాగే ఉంచాలన్నారు. దేశ వృద్ధిరేటు బాగుండటంతో వడ్డీరేట్లను ఇకనైనా తగ్గించాలన్న అభిప్రాయాలొస్తున్నాయి. నిరుడు ఫిబ్రవరిలో రెపోరేటును 6.50 శాతానికి పెంచిన విషయం తెలిసిందే.ఈ ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను దేశ జీడీపీ అంచనాను తాజా ద్రవ్యసమీక్షలో ఆర్బీఐ 7.2 శాతానికి పెంచింది. ఇంతకుముందు ఇది 7 శాతంగానే ఉన్నది. గ్రామీణ ప్రాంతాల్లో పుంజుకున్న డిమాండ్, మెరుగైన వ్యక్తిగత వ్యయ సామర్థ్యం దృష్ట్యానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు స్పష్టం చేసింది. త్రైమాసికాలవారీగా ఏప్రిల్-జూన్‌లో 7.3 శాతం, జూలై-సెప్టెంబర్‌లో 7.2 శాతం, అక్టోబర్-డిసెంబర్‌లో 7.3 శాతం, జనవరి-మార్చిలో 7.2 శాతం గా వృద్ధిరేటు నమోదు కాగలదని ఆర్బీఐ తెలిపింది.

# 2 రోజుల్లో రూ.21 లక్షల కోట్లు

**హెరిటేజ్ షేరు మరో 10% అప్**

**భారీగా పెరిగిన మార్కెట్ సంపద ..**

**అదానీ షేర్లలో కొనసాగిన ర్యాలీ**



ముంబై: కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుపై రాజకీయ అనిశ్చితి తొలగిపోవడంతో పాటు నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో స్టాక్ మార్కెట్లో వరుసగా రెండో రోజూ ర్యాలీ కొనసాగింది. గురువారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఒక దశలో 915.49 పాయింట్ల వరకు పెరిగి 75,297.73 వద్దకు చేరుకున్నప్పటికీ, చివర్లో 692.27 పాయింట్ల లాభంతో 75,074.51 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం ఇంట్రాడేలో 290 పాయింట్ల మేర బలపడినప్పటికీ, 201.05 పాయింట్ల లాభంతో 22,821.40 వద్ద క్లోజైంది. ఇన్వెస్టర్ల కొనుగోళ్ల జోరుతో స్టాక్ మార్కెట్ సంపదగా పరిగణించే బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రెండు రోజుల్లో రూ.21.05 లక్షల కోట్లు పెరిగి రూ.415.89 లక్షల కోట్లకు చేరుకుంది. ఎన్‌డీఏలోనే కొనసాగడంతో పాటు కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పాటుకు మద్దతిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించడంతో బుధవారం సెన్సెక్స్ 2,303.19 పాయింట్లు, నిఫ్టీ 735.85 పాయింట్ల లాభపడిన విషయం తెలిసిందే. మరిన్ని ముఖ్యాంశాలు..సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 23 లాభపడ్డాయి. టెక్ మహీంద్రా షేరు 4.07 శాతం, హెచ్‌సీఎల్ టెక్ 4.04 శాతం వృద్ధితో సూచీ టాప్ గెయినర్లుగా నిలిచాయి. కాగా, హిందుస్థాన్ యూనిలీవర్ 2.04 శాతం క్షీణించింది. బ్లూచిపలతో పోలిస్తే చిన్న, మధ్య స్థాయి కంపెనీల్లో జోరుగా కొనుగోళ్లు జరిగాయి. దాంతో బీఎసఈ స్మాల్‌క్యాప్ సూచీ 3.06 శాతం ఎగబాకగా.. మిడ్‌క్యాప్ ఇండెక్స్ 2.28 శాతం పెరిగింది. బీఎసఈలోని అన్ని రంగాల సూచీలూ పాజిటివ్‌గా ముగిశాయి. రియల్టీ 4.85 శాతం ఎగబాకగా.. ఇండస్ట్రియల్స్ సూచీ 3.69 శాతం పుంజుకుంది. పవర్, ఐటీ, యుటిలిటీస్, ఎనర్జీ ఇండెక్స్‌లు 2 శాతానికి పైగా వృద్ధి చెందాయి. వరుసగా రెండో రోజూ అదానీ గ్రూప్‌లోని 10 కంపెనీల్లో 9 లాభపడ్డాయి. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ షేరు 5.10 శాతం వృద్ధి చెందగా.. అదానీ టోటల్ గ్యాస్ 3.97 శాతం, ఎన్‌డీటీవీ 3.70 శాతం, అదానీ పవర్ 3.17 శాతం, అదానీ విల్మర్ 3.05 శాతం, ఏసీసీ 2.56 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 2.13 శాతం, అదానీ గ్రీన్ ఎనర్జీ 1.99 శాతం, అంబుజా సిమెంట్స్ 1.77 శాతం పెరిగాయి. అదానీ పోర్ట్స్ మాత్రం 0.18 శాతం నష్టపోయింది. దాంతో అదానీ గ్రూప్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.14.08 లక్షల కోట్లుగా నమోదైంది. రాయ్‌పూర్‌లో థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి అదానీ పవర్ నుంచి రూ.3,500 కోట్ల విలువైన ఆర్డర్ దక్కించుకున్న నేపథ్యంలో బీహెచ్‌ఈఎల్ షేరు ఒక దశలో 15 శాతం వరకు ఎగబాకినప్పటికీ, చివరికి 8.97 శాతం లాభంతో రూ.278.15 వద్ద ముగిసింది. ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌తో రూపాయి మారకం విలువ 5 పైసలు క్షీణించి 83.49 వద్ద ముగియగా.. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ ముడి చమురు పీపా ధర ఒక దశలో 0.09 శాతం పెరిగి 78.43 డాలర్ల వద్ద ట్రేడైంది. దేశీయంగా విలువైన లోహాల ధరలు మళ్లీ పెరిగాయి. ఢిల్లీ బులియన్ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి (24 క్యారెట్లు) బంగారం రూ.680 పెరుగుదలతో రూ.73,500కు చేరుకుంది. కిలో వెండి రూ.1,400 పెరిగి రూ.93,300 ధర పలికింది. అంతర్జాతీయంగా వీటి ధరలు పెరగడమే ఇందుకు కారణం. ఇంటర్నేషనల్ కమోడిటీ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) గోల్డ్ రేటు 28 డాలర్లు పెరిగి 2,360 డాలర్లకు చేరుకోగా.. సిల్వర్ 30.30 డాలర్ల వద్ద ట్రేడైంది.

**మోదీ మూడో టర్మ్‌లో సెన్సెక్స్ ఏ1,00,000**

భారత స్టాక్ మార్కెట్లో ప్రస్తుతం కొనసాగుతున్న బుల్ ర్యాలీకి ఢోకా లేదని ప్రముఖ అంతర్జాతీయ ఈక్విటీ ఇన్వెస్టర్ మార్క్ మొబియస్ అన్నారు. ఎన్‌డీఏకు భారీ మెజారిటీ లభించకపోయినప్పటికీ, మోదీ మూడో టర్మ్ ముగియక ముందే సెన్సెక్స్ 1,00,000 పాయింట్ల మైలురాయికి చేరుకోవచ్చని ఆయన అంచనా వేశారు. వచ్చే పదేళ్లపాటు సెన్సెక్స్ 14-15 శాతం చొప్పున వృద్ధి చెందవచ్చని మొబియస్ అభిప్రాయపడ్డారు.



## భారీ లాభాల్లో

# స్టాక్ మార్కెట్లు..

### ఈ నిర్ణయంతో దూసుకెళ్తున్న స్టాక్స్

దేశీయ స్టాక్ మార్కెట్లలో వారాంతంలో కూడా ట్రేడింగ్ లాభాలతో దూసుకెళ్తుంది. జూన్ 4న పతనం తర్వాత మార్కెట్లు మళ్లీ పుంజుకున్నాయి. అయితే ఈరోజు స్వల్ప ఒత్తిడితో మార్కెట్లు ప్రారంభమైనప్పటికీ పాలసీ రేట్ల నిర్ణయం తర్వాత మార్కెట్లో లాభాల జోరు పెరిగింది. ఈ క్రమంలో సెన్సెక్స్ దాదాపు 800 పాయింట్లు గబాకగా, నిఫ్టీ దాదాపు 230 పాయింట్ల మేర పెరిగింది. దీంతోపాటు బ్యాంక్ నిఫ్టీ కూడా దాదాపు 350 పాయింట్లు లాభపడింది. ఈ నేపథ్యంలో సెన్సెక్స్ 75,925 పాయింట్ల ఎగువన ఉండగా, నిఫ్టీ 23,072 పరిధిలో ఉంది. ఈ క్రమంలో ఐటీ షేర్లలో అత్యధిక పెరుగుదల నమోదైంది. విప్రో, కోఫోర్జ్, ఇన్ఫోసిస్ టాప్ గెయినర్స్‌లో ఉన్నాయి. కానీ మెటల్, పవర్ స్టాక్స్‌లో క్షీణత కనిపించింది. సెక్టార్లలో నిఫ్టీ ఐటీ, రియాల్టీ సూచీలు ఒక్కొక్కటి 1 శాతానికి పైగా పెరగగా, నిఫ్టీ బ్యాంక్ 0.3 శాతం పడిపోయింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం విప్రో, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా వంటి కంపెనీల స్టాక్స్ టాప్ 5లో ఉండగా, లైఫ్ ఇన్సూరెన్స్, బజాజ్ ఆటో, బ్రిటానియా, కోల్ ఇండియా, మారుతీ సుజుకి సంస్థల స్టాక్స్ టాప్ 5 నష్టాల్లో ఉన్నాయి. ఇక అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లను చూస్తే నిఫ్టీ శుక్రవారం (జూన్ 7) గ్రీన్‌లో ట్రేడవుతోంది. ఇండెక్స్ 22,900 పైన కొనసాగుతోంది. అమెరికా ఫ్యూచర్స్ మార్కెట్లు కూడా గ్రీన్‌లోనే ఉన్నాయి. ఈ రోజు వడ్డీ రేట్ల నిర్ణయం కూడా సెంట్రల్ రిజర్వ్ బ్యాంక్ నుంచి సానుకూలంగా వచ్చింది. మానిటరీ పాలసీ కమిటీ నిర్ణయాన్ని ఆర్‌బీఐ గవర్నర్ వివరిస్తూ.. వడ్డీ రేట్లను 6.5 శాతంగా అలాగే కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలిపారు.



## శాఖహారం 9 శాతం ప్రియం

న్యూఢిల్లీ: శాకహారం భోజనం మరింత ఖరీదు అయ్యింది. ఉల్లి, టమోటా, బంగాళ దుంపల రేట్లు పెరిగిపోవడం వల్ల గడిచిన ఏప్రిల్‌లో శాఖహార భోజనం ప్లేట్ 'వెజ్ థాలీ' వ్యయం 9 శాతం పెరిగిందని క్రిసిల్ ఎంఅండ్ఎ రీసెర్చ్ వెల్లడించింది. మరోవైపు చికెన్ రేట్లు తగ్గడం వల్ల మాంసహార ప్లేట్ ధర దిగివచ్చిందని పేర్కొంది. గతేడాది మేలో మాంసహార థాలీ ధర రూ.59.9గా ఉండగా.. గడిచిన నెలలో రూ.55.9కి తగ్గింది. బ్రాయిలర్ చికెన్ ధరలు 16 శాతం క్షీణించడంతో నాన్ వెజ్ థాలీ ధర తగ్గినట్లు నివేదిక తెలిపింది. క్రిసిల్ రిపోర్ట్ ప్రకారం.. రోటీ, కూరగాయలు, అన్నం, పప్పు, పెరుగు, సలాడ్‌లతో కూడిన వెజ్ థాలీ ధర మే నెలలో నెలలో రూ.27.80కి పెరిగింది. గతేడాది ఇదే నెలలో పెరిగిన రూ.25.5తో పోలిస్తే ఎక్కువ. గడిచిన మే నెలలో టమాటా ధరలు 39 శాతం, బంగాళదుంపలు 41 శాతం, ఉల్లి ధరలు 43 శాతం పెరగడమే వెజ్‌థాలీ ధర పెరుగుదలకు కారణం. బియ్యం, పప్పుల ధరలు కూడా వరుసగా 13 శాతం, 21 శాతం చొప్పున ఎగిశాయి. జీలకర్ర, మిర్చి, కూరగాయల నూనె ధరలు వరుసగా 37 శాతం, 25 శాతం, 8 శాతం తగ్గడం కొంత ఉపశమనం కలిగిందని నివేదిక పేర్కొంది.

# వడ్డీ రేట్లు యథాతథం

న్యూఢిల్లీ : అధిక వడ్డీ రేట్ల నుంచి ఉపశమనం కోరుకుంటున్న రుణ గ్రహీతలకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మరోసారి నిరాశనే మిగిల్చింది. వరుసగా ఎనిమిదోసారి కూడా వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించింది. గతంలో 2023 ఫిబ్రవరిలో చివరిసారి రెపో రేటును మార్చింది. మూడు రోజుల పాటు సాగిన ఆర్‌బిఐ మానిటరింగ్ పాలసీ కమిటీ (ఎంపిసి) భేటీ శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ మీడియాతో మాట్లాడుతూ.. రెపో రేటు 6.5 శాతంగానే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రెపో రేటును యథాతథంగా ఉంచేందుకు ఆరుగురు ఎంపిసి సభ్యుల్లో నలుగురు అనుకూలంగా ఓటు వేశారన్నారు. ఆర్‌బిఐ 2022 మే నుంచి 2023 ఫిబ్రవరి మధ్య వరుసగా వడ్డీ రేట్లను పెంచింది. ఆరు సార్లలో 2.50 బేసిస్ పాయింట్లు లేదా 2.50 శాతం పెంచి 6.50 శాతానికి చేర్చింది. దీంతో వడ్డీ, వాయిదా చెల్లింపులు ఎక్కువై రుణాలు భారం అయ్యాయి. ఈ క్రమంలోనే అనేక మంది గృహ, వాహన, వ్యక్తిగత రుణ గ్రహీతలు ఇకనైనా వడ్డీ రేట్లలో తగ్గుదల ఉండొచ్చని ప్రతీ సారి ఆశించిన వారికి భంగపాటే జరుగుతోంది.







## టాటా మోటర్స్

# అల్ట్రోజ్ రేసర్

ముంబై : ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ విభాగాన్ని మరింత బలోపేతం దిశగా అడుగులు వేస్తున్న దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటర్స్.. మార్కెట్లోకి నయా మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. అల్ట్రోజ్ రేసర్ పేరుతో విడుదల చేసిన ఈ మాడల్ మూడు రకాల్లో లభించనున్నది. 1.2 టర్బో పెట్రోల్ ఇంజిన్, 6 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌తో రూపొందించిన ఈ మాడల్‌లో 26 సెంటీమీటర్ల టచ్‌స్క్రీన్, వెంటిలేటెడ్ సీట్లు, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు ఉన్నాయి. ఈ కారు పెట్రోల్ మాన్యువల్, పెట్రోల్ డీసీఏ, డీజిల్, సీఎన్‌జీల్లో లభించనున్నది. వీటిలో ఆర్1 మాడల్ ధర రూ.9.49 లక్షలు, ఆర్ 2 ధర రూ.10.49 లక్షలు, ఆర్3 ధర రూ.10.99 లక్షలుగా నిర్ణయించింది. ఇప్పటికే దేశవ్యాప్తంగా

# చిన్న మొత్తాల్లో డిజిటల్ చెల్లింపులకు ప్రోత్సాహం..




యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్ (యూపీఐ)లో తేలికైన వర్షన్ ఈ యూపీఐ లైట్. ఇది యూజర్లకు వాలెట్ మాదిరిగా పని చేస్తుంది. దీని ద్వారా జరిపే పేమెంట్స్ కోసం 'పిన్' నంబర్ వాడాల్సిన అవసరం లేదు. వాలెట్ మాదిరిగా వాడే 'యూపీఐ లైట్'లో గరిష్టంగా రూ.2000 వరకూ లోడ్ చేయొచ్చు. ఒకరోజు రూ.2000 వరకు మాత్రమే ట్రాన్సాక్షన్స్ నిర్వహించాల్సి ఉంటుంది. గరిష్టంగా ఒకేసారి రూ.500 మాత్రమే చెల్లించడానికి వీలుంది.యూపీఐ లైట్ వినియోగాన్ని మరింత విస్తృత పర్చడానికి ఈ-మ్యాండేట్ విధానం తేవాలని నిర్ణయించినట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. యూపీఐ లైట్‌లో నిర్దిష్ట పరిమితి కంటే తక్కువ మనీ ఉంటే.. సంబంధిత యూజర్ బ్యాంకు ఖాతా నుంచి ఆటోమేటిక్‌గా సొమ్ము లోడ్ అవుతుంది. అందుకు యూజర్ తన యూపీఐ లైట్ సెట్టింగ్స్ సెట్ చేసుకోవాలి. ఇటీవలి కాలంలో రికరింగ్ పేమెంట్స్‌కు ఈ-మ్యాండేట్ వాడకం పెరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఫాస్టాగ్, నేషనల్ కామన్ మొబిలిటీ కార్డు (ఎన్సీఎంసీ) వంటి వాటికి ఆటో లోడ్ సౌకర్యం ప్రతిపాదిస్తున్నట్లు చెప్పారు.



# పెద్ద తప్పు

బుల్లితెరపై ఎప్పటికప్పుడు సీరియల్స్ అయిపోతూ ఉంటాయి.. వాటి స్థానంలో కొత్తవి వస్తుంటాయి. అలా ఇటీవలే శుభ్ షాగుణ్ అనే సీరియల్ ముగిసిపోయింది. సాధారణంగా సీరియల్ అయిపోయిందంటే అందులో పనిచేసినవాళ్లంతా బాధపడతారు. కానీ శుభ్ షాగుణ్ సీరియల్ బ్యూటీ కృష్ణ ముఖర్జీ మాత్రం పీడ విరగడైపోయిందని ఊపిరి పీల్చుకుంటోంది. ఆ ధారావాహిక నిర్మాతలు తనను టార్చర్ చేశారని వాపోయింది. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్‌లో సుదీర్ఘ పోస్ట్ షేర్ చేసింది. 'ఇన్నాళ్లూ దీని గురించి మాట్లాడేంత ధైర్యం నాకు లేకుండా పోయింది. ఇంక నా వల్ల కావడం లేదు. ఈరోజు దీన్ని మీతో పంచుకోవాలనే డిసైడయ్యాను. ఏడాదిన్నర నుంచి నరకం చూస్తున్నాను. డిప్రెషన్, ఆవేశం, ఆవేదన.. ఒక్కోసారి ఒంటరిగా ఏడ్చేదాన్ని. ఇదంతా శుభ్ షాగున్ సీరియల్ వల్లే జరిగింది. ఇందులో నటించడమే నేను నా జీవితంలో చేసిన పెద్ద తప్పు. పక్కవారి మాటలు విని ఈ సీరియల్ కాంట్రాక్ట్‌కు సంతకం చేశాను.నిర్మాణ సంస్థ, నిర్మాత కుందన్ సింగ్ నన్ను ఎన్నో సార్లు వేధించారు. నాకు ఆరోగ్యం బాగోలేక షూట్ చేయలేనని చెప్పినప్పుడు మేకప్‌రూమ్‌లో బంధించారు. హెల్త్ బాగోలేక అవస్థలు పడుతుంటే నా రెమ్యునరేషన్ ఇవ్వలేదు. ఒక్కోసారి గదిలో దుస్తులు మార్చుకునేటప్పుడు డోర్ తెరవమని గట్టి గట్టిగా కొట్టేవారు. ఐదు నెలల డబ్బులు ఇవ్వకపోతే ఆఫీస్ చుట్టూ తిరిగాను.. కానీ ప్రయోజనం లేకుండా పోయింది. పైగా నాకే ధమ్కీ ఇచ్చారు. నాకు న్యాయం కావాలి' అని రాసుకొచ్చింది. కాగా కృష్ణ..





తమిళసినిమా: ఇప్పుడు కోలీవుడ్‌లో ఆసక్తికరమైన టాక్ హల్‌చల్ చేస్తోంది. నటుడు విజయ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం గోట్(ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్) నటి మీనాక్షి చౌదరి, స్నేహ, లైలా, ప్రభుదేవా, ప్రశాంత్,వైభవ్, ప్రేమ్‌జీ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మిస్తోంది. వెంకట్‌ప్రభు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం షూటింగ్ చివరి దశకు చేరుకుంది. కాగా తదుపరి విజయ్ తన 69వ చిత్రంలో నటించడానికి సిద్ధం అవుతున్నారు. ఇదే ఈయన చివరి చిత్రం అని ప్రచారం జోరుగా సాగుతోంది. కారణం విజయ్ రాజకీయరంగ ప్రవేశం చేయడమే. కాగా ఆయన చివరి చిత్రానికి హెచ్ వినోద్ దర్శకత్వం వహించనున్నారన్న ప్రచారం జరుగుతున్నా, అధికారికంగా ప్రకటించలేదు. అదే సమయంలో దీన్ని ఏ

# చివరి సినిమాలో ఇద్దరు హీరోయిన్లు

నిర్మాణ సంస్థ నిర్మించనుందీ అన్నది కూడా తెలియని పరిస్థితి. అయినప్పటికీ ఇందులో విజయ్‌తో జత కట్టే కథానాయికల గురించి ప్రచారం జోరుగా సాగుతోంది. అలా ఈ జాబితాలో పలువురు పేర్లు చెక్కర్లు కొడుతున్నా, నటి సమంత, కీర్తీసురేష్ పేర్లు తాజాగా వినిపిస్తున్నాయి. నటి సమంత ఇంతకు ముందు విజయ్ సరసన కత్తి, తెరి, మెర్సల్ చిత్రాల్లో నటించారు. అలాగే నటి కీర్తీసురేష్ కూడా ఇంతకు ముందు భైరవా, సర్కార్ చిత్రాలలో జత కట్టారు. ఇప్పుడు వీరిద్దరూ కలిసి విజయ్‌తో రొమాన్స్ చేయనున్నారనే ప్రచారం జోరందుకుంది. అయితే ఈ విషయంలో క్లారిటీ రావాలంటే మరి కొద్ది రోజులు ఆగాల్సిందే.



# నా భర్త వల్లే దూరమయ్యా

ఆమని.. తెలుగులో ఒకప్పుడు స్టార్ హీరోయిన్. జంబలకిడి పంబ సినిమాతో టాలీవుడ్‌లో అరంగేట్రం చేసిన ఈమె తక్కువ కాలంలోనే ఎక్కువ క్రేజ్ సంపాదించుకుంది. తమిళంలోనూ అనేక హిట్ సినిమాల్లో నటించింది. తమిళ నిర్మాత ఖాజా మొయిద్దీన్‌ను 1999లో పెళ్లి చేసుకున్న ఆమెకు ఇద్దరు పిల్లలున్నారు. భర్తతో విడిపోయిన ఈమె ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్టుగా రాణిస్తోంది. ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో పెళ్లి- విడాకుల గురించి మాట్లాడింది. 'నాది లవ్ మ్యారేజ్ అని చెప్పలేను.. పెద్దలు కుదిర్చిన పెళ్లి అని కూడా చెప్పలేను. అనుకోకుండా కనెక్ట్ అయ్యామంతే! మంచితనం చూసి కనెక్ట్ అయి అలా పెళ్లి చేసుకున్నాం. నా భర్త నిర్మాత. ఓ సినిమా తీసి కోట్లు నష్టపోయాడు. అప్పులెక్కువవడంతో పాటు డిప్రెషన్‌లోకి వెళ్లి తనువు చాలించడానికి ప్రయత్నించాడు. తర్వాత ఆ సమస్య సద్దుమణిగింది. ఆయన రియల్ ఎస్టేట్ బిజినెస్ చేసి అప్పు తీర్చేశాడు. ఆ అప్పు తీర్చేందుకే నేను సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టాననేది కేవలం పుకారు మాత్రమే. అందులో ఏమాత్రం నిజం లేదు. సినిమా మీద ఇష్టంతో మంచి అవకాశం రాగానే రీఎంట్రీ ఇచ్చాను. అప్పట్లో మా ఆయన సినిమాలు కొన్ని రోజులు మానేయ్ అన్నాడు. సరేనని దూరంగా ఉన్నాను. ఇప్పుడు నేనే మూవీస్‌లోకి వచ్చేశాను. మా ఇద్దరి మధ్య పెద్ద సమస్యలేమీ లేవు. ఎంతో సరదాగా ఉంటూనే విడిపోయాం. నేను సినిమాల్లోకి వచ్చేశాను. తను తన బిజినెస్‌లోకి వెళ్లిపోయాడు. ఇప్పటికీ ఫ్రెండ్లీగానే మాట్లాడుకుంటాం.. విడాకులు తీసుకోలేదు. కాకపోతే వేరువేరుగా ఉంటున్నాం. పిల్లలు నాతోనే ఉంటారు' అని ఆమని చెప్పింది.



**అల్లరి నరేశ్, ఫరియా అబ్దుల్లా జంటగా నటించిన తాజా చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు'. మల్లి అంకం దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. మే3న ఈ మూవీ రిలీజ్ కాబోతుంది. ఈ నేపథ్యంలో తాజాగా హీరోయిన్ ఫరియా మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు.. ఈ సినిమాలో నా పాత్ర పేరు సిద్ది. చాలా స్వేచ్ఛగా ఉంటుంది. అన్ని ప్లాన్ చేసి, నిబంధనలు పెట్టుకొని అందులోనే బ్రతకడం తనకి ఇష్టం ఉండదు.**

హీరో పాత్ర నా పాత్రకు భిన్నంగా ఉంటుంది. తను అన్నీ ప్లాన్ ప్రకారం ఉంటారు. ఈ రెండు పాత్రల మధ్య మంచి కాన్ఫ్లిక్ట్ ఉంటుంది. అదే సమయంలో మంచి ఎట్రాక్షన్ ఉంటుంది.ఇందులో కామెడీ చాలా డిఫరెంట్ గా ఉంటుంది. పరిస్థితుల నుంచే పుట్టే హాస్యం ఉంటుంది. కంటెంట్ ప్రేక్షకులని సహజంగా నవ్విస్తుంది. పెళ్లి అంటే రెండు కుటుంబాల కలయిక. ఒకప్పుడు పెళ్లిలకి, ఇప్పటి పెళ్లిలకి చాలా మార్పులు వచ్చేశాయి. మ్యాట్రీమొనీ సైట్స్ లో ఎలా డీల్ చేస్తారనే అంశంతో పాటు పెళ్లికి సంబధించిన అనేక అంశాలు ఇందులో చాలా ఆసక్తికరంగా చూపించాం. నరేష్ గారితో వర్క్ చేయడం చాలా మంచి ఎక్స్ పీరియన్స్. షూటింగ్ చాలా సరదాగా జరిగింది. నరేష్ గారి కామెడీ టైమింగ్ ఎక్స్ ట్రార్డినరీ గా ఉంటుంది. ఈ సినిమాతో ప్రేక్షకులని కడుపుబ్బా నవ్విస్తారు. ఇందులో చాలా హిలేరియస్ ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది. కథల ఎంపిక విషయంలో జాగ్రత్తగా ఉంటాను. నా పాత్ర ప్రాధాన్యత, నిడివి అన్నీ చూస్తాను. గతంలో కొన్ని క్యామియో రోల్స్ కూడా చేశాను. రవితేజ గారితో వర్క్ చేయాలని ఎప్పటినుంచో అనుకున్నాను. రావణాసురలో అవకాశం వచ్చింది. అది హీరోయిన్ పాత్ర అని చెప్పలేను కానీ ఆ పాత్ర చేయడం చాలా ఎక్సయిటింగ్ గా అనిపించింది.భవిష్యత్‌లో టిపికల్ హీరోయిన్ గా మాస్ మసాలా సినిమా చేయాలని ఉంది. అలాగే హారర్ థ్రిల్లర్, కామెడీ సినిమాలు చేయాలని ఉంది. ఇప్పుడు పరిశ్రమలో యాక్షన్ సినిమాలు చేసే హీరోయిన్స్ తక్కువగా వున్నారు. ఆ ఖాళీని భర్తీ చేయాలని ఉంది. యాక్షన్ సినిమాలు నాకు బాగా నప్పుతాయని భావిస్తున్నాను. ప్రస్తుతం 'మత్తువదలరా 2' చేస్తున్నాను. గోపి దర్శకత్వంలో భగవంతుడు అనే సినిమా చేస్తున్నాను. అలాగే ఓ తమిళ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. కొన్ని తమిళ. మలయాళం కథలు కూడా వింటున్నాను.

# మాస్ మసాలా సినిమా చెయ్యాలి